క్లుప్తంగా

పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు ఇళ్లస్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేయాలని టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఏఓ ప్రకాష్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శీతల రోశపతి, గుండు వెంకటేశ్వర్లు, కనకరత్నం పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని మగ్రిగూడెంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సైదులు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు ముజీబ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నడిగూడెం : జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 29, 30తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొరట్ల శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కొరట్ల ప్రసాద్, తంగెళ్ల లింగయ్య, బ్రహ్మం, బెల్లంకొండ సత్యనారాయణ, ముస్కు వీరస్వామి పాల్గొన్నారు.

సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి జ్యోతిపద్మ

నేరేడుచర్ల : ఐకేపీ కేంద్రాల్లో త్వరగా కాంటాలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని మండల ప్రత్యేక అధికారిణి జ్యోతిపద్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకవచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ సరిత, ఆర్‌ఐ ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

చిలుకూరు : గ్రామంలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నారసాని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో అనర్హులకు డబుల్ ఇళ్లు కేటాయించారని వాటిపై మరోమారు విచారణ చేయాలన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మైలారిశెట్టి లింగయ్య, వీరస్వామి ఉన్నారు.

ఇన్‌చార్జ్ గ్రామ కార్యదర్శుల నియామకం

చిలుకూరు : మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు శుక్రవారం సమ్మెకు దిగారు. దీంతో మండలంలోని ఆయా గ్రామాలకు ఇన్‌చార్జ్ కార్యదర్శులను నియమించినట్లు ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ పాండుయాదవ్ తెలిపారు. ఇన్‌చార్జ్ కార్యదర్శులుగా మండల పరిషత్ సిబ్బందిని, జీపీలోని జూనియర్ అసిస్టెంట్లను, ఉపాధిహామీ ఏపీఓ, టీఏలు, ఈసీ, ఓచోట వీఆర్‌ఏను నియమించినట్లు తెలిపారు.

మహిళలకు రుణాలు మంజూరు చేయాలి



నియామకపత్రం అందజేస్తున్న దీప

హుజూర్‌నగర్ : మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వం రుణాలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప కోరారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీసీ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం మహిళా కమిటీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద అర్చనాదేవిని నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. సమావేశంలో ధూళిపాల శ్రీనివాస్, గోవిందరావు, రాయల వెంకటేశ్వర్లు, జె.వెంకటేశ్వర్లు, రాము, సీతమ్మ, విజయ, మమత, వీరకుమారి, పార్వతి, ఉమా, చంద్రకళ పాల్గొన్నారు.

వేధిస్తున్న పశుగ్రాసం కొరత

- యంత్రాలతో వరికోతలు.. చేతికందని గడ్డి
- ట్రాక్టర్ గడ్డి ధర రూ.10వేల పైచిలుకే
- ఇబ్బంది పడుతున్న పాడిరైతులు



పొలంలో వరిగడ్డిని తీసుకెళ్తున్న మహిళలు



ట్రాక్టర్లలో వరిగడ్డిని తరలిస్తున్న రైతులు

మేళ్లచెరువు : వేసవి ప్రారంభంలోనే పశువులకు గ్రాసం దొరకక అల్లాడుతున్నాయి. గ్రాసం కొరతతో వరిగడ్డి ధరలు కొండెక్కాయి. దీంతో పశుపోషణ భారమై పోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మూగజీవాలకు గడ్డి కొరత ఏర్పడుతుంది. రైతుల ఇంటి నుంచి వెళ్లిన పశువులు సాయంత్రం ఖాళీ కడుపులతో తిరిగి వస్తున్నాయి. దీంతో పశుపోషణ రైతులకు భారంగా మారుతుంది. మండలంలోని పలు గ్రామాల్లో పలువురు రైతులు పశుపోషణపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మండలంలో ఆవులు, గేదెలు 23,936, గొర్రెలు 52,596, మేకలు 9,671 ఉన్నాయి. పశువులకు మేత దొరకడంలేదు. వ్యవసాయంలో యాత్రికరణతో యంత్రాలు ఉపయోగించడంతో వరిగడ్డి కొరత ఏర్పడింది. గడ్డి లేక పశువులు అల్లాడుతుంటే రైతులు ఏమిచేయాలో తోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టుడుతున్నారు. ఇక మండలంలోని 14గ్రామపంచాయతీల్లో వరి పంట పొలాలు అతితక్కువగా ఉండడంతో రైతులు గ్రాసానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పశుగ్రాసం ధరకు రెక్కలు..

వరికోత సమయంలో కూలీల కొరత కారణంగా యంత్రాల వినియోగం పెరిగింది. దీంతో పశుగ్రాసం కరువుతుంది. పశువులు ఉన్న యజమానులు పశుగ్రాసం కొనుగోలు చేయాలంటే ధరల భయానికి జంకుతున్నారు. ప్రస్తుతం ట్రాక్టర్ ట్రక్కు గడ్డి ధర రూ.10వేల పైచిలుకు పలుకుతుంది. పంటలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పాడిరైతులు పశుగ్రాసం కొనుగోలు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పశువుల దాహార్తి తీర్చేందుకు నీటితొట్లను గతంలో నిర్మించగా అవి నిరుపయోగంగా మారాయి. అధికారులు గ్రామాల్లోని నీటితొట్లను వినియోగంలోకి తీసుకరావడంతో పాటు పశువులకు పశుగ్రాసంతో పాటు దాణాను ఉచితంగా అందించాలని ఆయా గ్రామాల పాడిరైతులు కోరుతున్నారు.

ప్రభుత్వమే పశుగ్రాసం అందించాలి



మూగజీవాలకు రోజురోజుకు పశుగ్రాసం దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. నిల్వ ఉన్న వరిగడ్డి పశువులకు రెండు నెలలుగా వేస్తున్నాం. ఎండల తీవ్రతకు మొలిచిన గడ్డి కూడా ఎండిపోతుంది. పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే పశుగ్రాసం అందించేలా చర్యలు చేపట్టాలి.

– మామిడి లక్ష్మయ్య, రాఘవాపురం

సబ్సిడీపై గడ్డివిత్తనాలు

మండలంలోని రైతులకు సబ్సిడీపై గడ్డివిత్తనాలు అందజేస్తున్నాం. గడ్డి విత్తనాలు అవసరమైన రైతులు తీసుకొని తమకు ఉన్న నీటి వనరులతో గడ్డిని పెంచుకొని గడ్డి కొరతను అధిగవించాలి. తక్కువ నీటితో పెంచుకొనే గడ్డి విత్తనాలు అందుబాటులోకి వచ్చాయి.

– ఉషారాణి, పశువైద్యాధికారి, మేళ్లచెరువు

వృద్ధ దంపతులకు నిలువ నీడేదీ?

- ఏడాదిగా డబుల్ బెడ్‌రూమ్ ఇంట్లో తలదాచుకున్న వృద్ధులు
- లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేయడంతో నీడ కరువు
- ఇళ్ల కేటాయింపు జాబితాలో అభాగ్యులకు దక్కని చోటు
- అవసానదశలో రోడ్ల వెంట దుర్భర జీవనం



రోడ్డున పడిన వృద్ధ దంపతులు కొండా రాములు, సీతమ్మ

చిలుకూరు : ఆ వృద్ధ దంపతులు మళ్లీ రోడ్డున పడ్డారు. ఏడాదిగా డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో తలదాచుకున్న వారు వీధుల్లో దుర్భర జీవనం గడుపుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన కొండా రాములు, సీతమ్మ నిరుపేద వృద్ధులు. వీరికి కుమారుడు సంతానం. అతను పెళ్లి చేసుకొని సుమారుగా 30 ఏళ్ల క్రితమే తల్లిదండ్రులను వదిలేసి ఎక్కడికో వెళ్లిపోయాడు. వీరికి ఏలాంటి ఆస్తులు లేవు. కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు. అయితే, వీరు గ్రామంలో పలువురు ప్రజాప్రతినిధులను ఆశ్రయించడంతో మీకు తప్పని సరిగా గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇల్లు వస్తది. అప్పటి వరకు అదే ఇళ్లలో ఉండమని చెప్పారు. దీంతో ఏడాది నుంచి అ ఇళ్లలో తలదాచుకున్నారు. వచ్చే పింఛన్ డబ్బులతో పాటు గ్రామస్తుల సహాయ సహకారాలతో కాలం వెల్లదీస్తూ వస్తున్నారు. అయితే, అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి అర్హుల జాబితాను తయారు చేశారు. డ్రా తీశారు. ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. తీరా చూస్తే అ నిరుపేద వృద్ధ దంపతుల పేర్లు జాబితాలో లేవు.

మళ్లీ అనాథలుగా..

కాగా, అధికారులు ఇటీవల డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. దీంతో లబ్ధిదారులు ఇల్లు తమకు కేటాయించారని, ఖాళీ చేయాలని కోరడంతో నిరుపేద వృద్ధులకు నిలువ నీడ లేకుండా పోయింది. అయితే, అధికారులు ఇళ్ల కేటాయింపు అర్హుల జాబితాలో ఈ వృద్ధ దంపతులకు ఎందుకు చోటు కల్పించలేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వృద్ధులకు డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సహకారం అభినందనీయం

నడిగూడెం : ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని శ్రీషిర్డీ సాయి మందిరం కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ షిర్డీ సాయి మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన బాణాల భిక్షం భోజనశాల నిర్మాణానికి రూ.25వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, జెడ్పీటీసీ బాణాల కవిత, వార్డుసభ్యుడు బాణాల నాగరాజు, మేరమ్మ, సతీష్ పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

హుజూర్‌నగర్ : నియోజవర్గంలో మే 1వ తేదీన బీఆర్‌టీయూ అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించే మే డే వేడుకలను విజయవంతం చేయాలని ఆ సంఘం నియోజవర్గ అధ్యక్షుడు పి.ఉపేందర్ కోరారు. శుక్రవారం పట్టణంలో ఆ సంఘం కార్మిక నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో మే డే రోజున జెండా ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, నాగేందర్, లతీఫ్, మల్లేష్, నరసింహారావు, సైదులు, బాలకృష్ణ, మంగమ్మ, స్వరూప, వీరమ్మ పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ, డివిజన్ కమిటీ అధ్యక్షుడు బందెల రాములు అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన యూనియన్ డివిజన్ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మామిడి లక్ష్మణ్, జెట్టి రాజేష్, భాస్కర్, ప్రమీల, సీతమ్మ, జానకి, లక్ష్మి, హేమలత, సబిత, మాలతి, నిర్మల పాల్గొన్నారు.

గరిడేపల్లి : ప్రపంచ కార్మికుల దినోత్సవమైన మే డేను వాడవాడల్లో ఘనంగా నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె.యాకూబ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండకట్టాలన్నారు. అన్ని గ్రామాల్లో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా జెండాలను ఎగురవేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు తుమ్మల సైదయ్య, ఎస్‌కె వలి, దోసపాటి భిక్షం, యానాల సోమయ్య, భిక్షం, వెంకటేశ్వర్లు, పటాన్, మైబెల్లి, మట్టయ్య ఉన్నారు.

నడిగూడెం : మే డే వేడుకలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురం, నారాయణపురం, సిరిపురం, బృందావనపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వేముల రాములు, పసుపులేటి వెంకటేశ్వర్లు, కోళ్ల సాయిలు, నాగేశ్వరరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



నేరేడుచర్ల : చెక్కు అందజేస్తున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి శుక్రవారం ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ సహాయ నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, నాయకులు మార్కెండేయ, వెంకటేశ్వర్లు, లూకాస్, చంద్రయ్య, సైదులు, ఇంతీయాజ్, వెంకట్, ఖైరూన్, శ్వేత, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, గిరిబాబు, సైదా, భిక్షం, శంకర్, తదితరులున్నారు.

మండలంలోని పలు గ్రామాల్లో 22మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షం, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య ఇంటింటికి తిరిగి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లింగయ్య, శ్రీను, సుదర్శన్, నాగరాజు, హిందుజా, గురువయ్య, రాజేష్, వినోద్ కార్తీక్, నగేష్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

మఠంపల్లి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.8లక్షల68వేల500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఆయన వెంట సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహరాజు, రజితా సీతారామిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీభరత్ నాయక్, నాగయ్యాయాదవ్, మట్టయ్య, భిక్షా నాయక్, సైదయ్య, రాముడు, బాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె



గరిడేపల్లిలో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



చిలుకూరులో సమ్మె చేస్తున్న కార్యదర్శులు, సంఘీభావం తెలుపుతున్న సర్పంచ్‌లు



మేళ్లచెరువులో ..



మోతెలో..



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో సమ్మె చేస్తున్న జేపీఎస్‌లు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం చింతలపాలెంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. అప్పటి వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. సమ్మెలో కార్యదర్శులు మహ్మద్ రఫీ, మోసిన్, రమాదేవి, గిరిజ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించి క్రమబద్ధీకరించాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

మేళ్లచెరువు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శులు బండి రామకృష్ణ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తైనా నేటి వరకు తమను రెగ్యులరైజ్ చేయకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం కార్యదర్శులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శాంతియుతంగా సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ.. తమను రెగ్యులరైజ్ చేసేంత వరకు సమ్మెను కొనసాగించనున్నట్లు తెలిపారు. సమ్మెకు సర్పంచ్‌లు, మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మల్లం వెంకటేశ్వర్లు తదితరులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అశోక్‌వర్మ, సారిక, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రామారావు, శోభన్ బాబు, కార్తిక్, కవిత, నవీన్, అవినాష్‌రెడ్డి, అంజయ్య, ప్రవళిక, సౌమ్య, ఆంకాక్ష, పాల్గొన్నారు.

మఠంపల్లి : సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీమేరకు జేపీఎస్‌ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు చంటి, నరేందర్‌రెడ్డి, జైసన్‌రాజా, ఉమ, కవిత, ప్రవీణ్, లక్ష్మణ్, తదితరులున్నారు.

పాలకవీడు : జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని ఎంపీపీ భూక్యా గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేపట్టిన జేపీఎస్‌ల సమ్మెకు కాంగ్రెస్ తరపున ఆయన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన వెంట నాయకులు బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రాజు కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, కపిల్, నరేష్, నాగమణి, రేణుక, సునీత, ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మోతె : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు పోలబోయిన సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 9,352 మంది పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని పూర్తి చేసుకున్నా ఇప్పటి వరకు రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు సోందు, సతీష్‌రెడ్డి, సంపత్, నాగరాజు, పూర్ణచందర్, సింధు, కవిత పాల్గొన్నారు.



మఠంపల్లిలో..



పాలకవీడు : మద్దతు తెలుపుతున్న ఎంపీపీ భూక్యా గోపాల్, నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్ : సమ్మె చేస్తున్న జేపీఎస్‌లు

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్

మునగాల : కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని, ముస్లిం రిజర్వేషన్లు తొలగించే అధికారం ఆయనకు లేదని భారత వికలాంగుల హక్కుల పోరాట సమితి (బీహెచ్‌వీపీఎస్)రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఖండించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. అగ్రకుల ముస్లిం రిజర్వేషన్లు 12శాతానికి పెంచేంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని అన్నారు. చెవెళ్లలో నిర్వహించిన పార్టీ సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ మతవిద్వేషాలు రెచ్చగొట్టడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కేంద్రమంత్రి అమిత్‌షా తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొన్నట్లు రిజర్వేషన్లు కేవలం సామాజిక అంశంపై అమిత్‌షా వ్యాఖ్యలు చేయడం కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందనే విషయం కేంద్ర హోంమంత్రికి తెలియదా? అని ప్రశ్నించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకుడు షేక్ రఫీ, జిల్లా అధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా నాయకులు కొమ్ముజడ రామారావు, మదన్‌మోహన్‌రెడ్డి, ముస్లిం నాయకులు షేక్ ఖాజా, జమీల్, నని, బి.జైబూన్, రహీమ్ తదితరులు ఉన్నారు.

ప్రజల ఆరోగ్యం మెరుగునకు కృషిచేయాలి



మాట్లాడుతున్న పాలకవీడు ఎంపీపీ భూక్య గోపాల్

నేరేడుచర్ల : ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని పాలకవీడు ఎంపీపీ భూక్య గోపాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో జరిగిన జన ఆరోగ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య మహిళా కార్యక్రమం, కంటి వెలుగు తదితర పథకాల అమలుతో పేదప్రజలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం మందిరం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. పీహెచ్‌సీలో మౌళిక వసతులతో పాటు ఇతర సమస్యలపై సమావేశంలో తీర్మాణం చేశారు. సమావేశంలో తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ శంకరయ్య, వైద్యాధికారిని నాగిని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, త్రినాథ్, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

రాంపల్లి రామచక్రం సేవలు మరువలేనివి



రామచక్రం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

మునగాల : మండలంలోని కొక్కిరేణి జెడ్పీ పాఠశాలలో గతంలో పీఈటీగా విధులు నిర్వర్తించిన రాంపల్లి రామచక్రం సేవలు మరువలేనివని గ్రామసర్పంచ్ కామళ్ల బుచ్చమ్మ, సింగిల్ విండో మాజీ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. రామచక్రం ఈనెల 14న అనారోగ్యానికి గురై మృతిచెందడంతో గ్రామపెద్దలు, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సంస్మరణ సభ ఏర్పాటు చేసి నివాళులర్పించారు. అనంతరం మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య, వార్డు సభ్యులు ధరావత్ రవి, సైదులు, పూర్వ విద్యార్థులు కామళ్ల దుర్గారావు, ఇంటూరి హుస్సేన్, ధరావత్ సైదా, యల్లావుల సైదులు, నందిగామ చిన్న సైదులు, ములకపల్లి సైదులు, లింగయ్య, లచ్చయ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అకాడమీని సందర్శించిన శ్రీనివాసరావు



శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో శ్రీనివాసరావు

కోదాడఅర్బన్: కోదాడ పట్టణ పరిధిలోని కేఆర్‌ఆర్ కళాశాలలో గల క్రీడా మైదానంలో ఏర్పాటు చేయనున్న కబడ్డీ అకాడమీని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కబడ్డీ కోచ్ శ్రీనివాసరావు జిల్లా క్రీడల అధికారి వెంకటరెడ్డితో కలిసి సందర్శించారు. కబడ్డీ శిక్షణ, క్రీడా మైదానం, వనరులు పరిశీలించారు. ఉత్తమ క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తున్న నామా నర్సింహారావును కోచ్ శ్రీనివాసరావు అభినందించారు. వారి వెంట కళాశాల ప్రిన్సిపాల్ నాగు, కోచ్‌లు, క్రీడాకారులు ఉన్నారు.

బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పనిచేయాలి

కోదాడ : పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించుకునేందుకు ప్రతినాయకుడు, కార్యకర్త పనిచేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ కోరారు. కోదాడకు చెందిన టీడీపీ నాయకుడు ఉల్లెందుల శ్రీను శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన సమక్షంలో బీఎస్పీలో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్య పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

అనంతగిరి : 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కమిటీ సభ్యుడు మేరిగ సైదాబాబు మహారాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పాదయాత్ర ముగింపు సభ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా చేస్తున్న పాదయాత్ర ముగింపు సభ ఈనెల 30న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీలు, అగ్రకుల పేదలు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో దళిత శక్తి ప్రోగ్రాం నాయకులు కొత్తపల్లి శ్రీను, నకిరేకంటి సత్యానందం, కొత్తపల్లి ఉపేందర్, నకిరేకంటి కరుణాకర్, ఉపేందర్, సోము, ఉపేందర్ పాల్గొన్నారు.

రైతులకు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలి

నడిగూడెం : మండలంలోని రామాపురం రెవెన్యూ పరిధిలోని 190 సర్వేలో రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం 190 సర్వే భూములను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సర్వే నంబర్‌లో 2వేల ఎకరాలకు పైగా సాగు భూములున్నాయని, అనేక మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు లేవన్నారు. ఈ భూములకు సాగునీటి సౌకర్యం లేదని, వెంటనే అందించాలని కోరారు. సమావేశంలో బి.రాములు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.